# కరెంట్ అఫైర్స్

**1.** ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల విభాగం హైకమిషనర్‌గా మిచెల్ బ్యాచ్‌లెట్ నియమితులయ్యారు. ఈమె ఏ దేశానికి చెందినవారు? (ఆ దేశానికి ఈమె తొలి మహిళా అధ్యక్షురాలు. మిచెల్ పేరును ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రతిపాదించగా, 193 సభ్యదేశాల సాధారణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. జోర్డాన్ దౌత్యవేత్త జియెద్ రాద్ అల్ హుసన్ స్థానంలో ఈమె బాధ్యతలు చేపట్టనున్నారు. ఆగస్టు 31న జియెద్ పదవీకాలం ముగియనుంది. 1993లో ఏర్పాటైన ఐరాస మానవ హక్కుల విభాగానికి మిచెల్ 7వ హైకమిషనర్)

1) చిలీ 2) బ్రెజిల్ 3) ఆస్ట్రేలియా 4) అర్జెంటీనా

**2.** ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు? (ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం – 2018 సందర్భంగా దిల్లీలోని విజ్ఞాన భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. చెరకు నుంచి సంగ్రహించే ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలపడం వల్ల ఇంధన దిగుమతులకు వెచ్చిస్తున్న వ్యయంలో రూ.12 వేల కోట్లను ఆదా చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు మోదీ వెల్లడించారు. అభివృద్ధి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులిచ్చే సింగిల్ విండో వెబ్ పోర్టల్ 'పరివేష్'ను ప్రధాని మోదీ ఈ కార్యక్రమంలో ప్రారంభించారు)

1) ఆగస్టు 8 2) ఆగస్టు 10 3) ఆగస్టు 12 4) ఆగస్టు 13

**3.** తెలంగాణ రాష్ట్ర నూతన అడ్వొకేట్ జనరల్ (ఏజీ)గా ఎవరు నియమితులయ్యారు? (ఈయన జనగామకు చెందినవారు. తెలంగాణ రాష్ట్రానికి 3వ ఏజీ. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటి అడ్వొకేట్ జనరల్‌గా కె. రామకృష్ణారెడ్డి, 2వ ఏజీగా డి.ప్రకాష్ రెడ్డి సేవలు అందించారు)

1) రజత్ కుమార్ 2) వి. నాగిరెడ్డి

3) పొత్తూరి సురేష్ కుమార్ 4) బండా శివానంద ప్రసాద్

**4.** బహుముఖ ప్రజ్ఞాశాలి, సినీ, రాజకీయ రంగాల్లో చెరగని ముద్రవేసిన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం. కరుణానిధి (94) చెన్నై కావేరి ఆసుపత్రిలో ఏ రోజున మరణించారు? (1957 శాసనసభ ఎన్నికల్లో తొలిసారిగా కుళితలై నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత పోటీ చేసిన ప్రతి ఎన్నికల్లోనూ గెలిచారు. 13 సార్లు ఎమ్మెల్యేగా చేశారు. అయిదుసార్లు (1969, 1971, 1989, 1996, 2006) ముఖ్యమంత్రిగా పనిచేశారు.)

1) 2018, ఆగస్టు 6 2) 2018, ఆగసు 7

3) 2018, ఆగస్టు 8 4) 2018, ఆగస్టు 9

**5.** భారత్‌లో తొలిసారిగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వ్యాపార దిగ్గజం ఐకియా స్టోర్‌ను 2018, ఆగస్టు 9న తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సంస్థ ఏ దేశానికి చెందింది?

1) ఫిన్లాండ్ 2) స్వీడన్ 3) డెన్మార్క్ 4) పోర్చుగల్

**6.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆగస్టు 9న నిర్వహిస్తారు

బి) ప్రపంచ ఆదివాసీ దినోత్సవం – 2018 సందర్భంగా హైదరాబాద్ సంక్షేమ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ గిరిజనశాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో గోండు, కోయ, నాయక్, పోడ్ గిరిజన చిత్రకళను పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

సి) ప్రపంచ ఆదివాసీ దినోత్సవం – 2018 సందర్భంగా విశాఖ జిల్లా పాడేరులో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.

డి) అజీమ్ ప్రేమ్‌జీ నేతృత్వంలోని విప్రో కంపెనీతో మన్యం ప్రాంతంలో రూ.40 కోట్లతో గిరిసేవా కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం ఓ ఒప్పందం కుదుర్చుకుంది.

1) ఎ, సి 2) ఎ, బి 3) ఎ, బి, సి 4) అన్నీ

**7.** అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం (ఐఓసీ) ఎలైట్ అథ్లెటిక్స్ కమిషన్ సభ్యుడిగా ఎవరు నియమితులయ్యారు? (షట్లర్ సైనా నెహ్వాల్ తర్వాత ఈ గౌరవాన్ని పొందిన రెండో భారతీయుడు ఈయనే)

1) సచిన్ తెందూల్కర్ 2) సుశీల్ కుమార్

3) అభినవ్ బింద్రా 4) రాజ్య వర్ధన్ సింగ్ రాథోడ్

**8.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ఓబీసీ వర్గీకరణపై ఏర్పాటైన అయిదుగురు సభ్యుల కమిటీ గడువును 2018 నవంబరు వరకూ పెంచుతూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి. రోహిణి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కమిటీ గత ఏడాది అక్టోబరు 11 నుంచి పనిచేయడం ప్రారంభించింది.

బి) కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఓబీసీ పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల పథకాన్ని 2019 – 20 వరకూ పొడిగిస్తూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. లక్ష ఉన్నవారికే ఈ పథకం వర్తిస్తుండగా, దాన్ని రూ. 1.5 లక్షలకు పెంచింది. మొత్తం ఉపకార వేతనాల్లో 30 శాతం బాలికలకు, 5 శాతం దివ్యాంగులకు ఇవ్వనుంది.

సి) ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై)ను 12వ పంచవర్ష ప్రణాళిక ముగిసిన తర్వాత కూడా కొనసాగించాలని కేంద్రం నిర్ణయించింది.

డి) పీఎంజీఎస్‌వై కింద రూ. 84,934 కోట్ల వ్యయంతో 38,412 ఆవాస ప్రాంతాలకు రహదార్లు కల్పించనున్నారు. ఇందులో కేంద్రం వాటా రూ. 54,900 కోట్లు కాగా, రాష్ట్రాల వాటా రూ. 30,034 కోట్లు.

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) ఎ, బి, డి 4) అన్నీ

**9.** కత్తెర పురుగుగా పిలిచే 'ఫాల్ ఆర్మీ వామ్ – స్పొడోప్టెరా ఫ్రుగి పెర్డా' అనే పురుగు ఆనవాళ్లను ఆసియాలోనే తొలిసారిగా భారత్‌లోని ఏ రాష్ట్రంలో శివమొగ్గ అనే ప్రాంతంలో గుర్తించారు? (ఇది మొక్కజొన్న పంటలో కనిపించింది. ఈ పంటపై ఇది తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఆఫ్రికా దేశాల్లో తీవ్రమైన నష్టాన్ని కలిగించింది. ఉత్తర, దక్షిణ అమెరికాల్లోనూ మొక్కజొన్న ఉత్పత్తిని దెబ్బతీసింది.)

1) తమిళనాడు 2) కేరళ 3) కర్ణాటక 4) ఆంధ్రప్రదేశ్

**10.** జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఛైర్‌పర్సన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (ఇప్పటివరకూ ఈమె ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలు. ఎన్‌సీడబ్ల్యూ ఛైర్‌పర్సన్ లలిత కుమార మంగళం గతేడాది సెప్టెంబరులో వైదొలిగారు. అప్పటి నుంచి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈమెను పూర్తిస్థాయి ఛైర్‌పర్సన్‌గా ప్రభుత్వం నియమించింది.)

1) రేఖా శర్మ 2) సుష్మా సాహు

3) అమూల్యా రావత్ 4) అదితి గోయల్

**11.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన ఇడుక్కి రిజర్వాయర్ ఏ రాష్ట్రంలో ఉంది? (2018, ఆగస్టు 8, 9 తేదీల్లో ఈ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఇడుక్కి రిజర్వాయర్‌లో భారీగా వరదనీరు చేరడంతో 26 ఏళ్ల తర్వాత తొలిసారి చెరుథోని డ్యాంగేట్లను ఎత్తివేశారు. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి 25 మందికిపైగా మరణించారు.)

1) కేరళ 2) కర్ణాటక 3) తమిళనాడు 4) గోవా

**12.** 'అయోధ్య'గా ఖ్యాతిగాంచిన 'అయుత్థయా'లో 2018, ఆగస్టు 8న భారీ రామ మందిర నిర్మాణాన్ని 'రామజన్మభూమి నిర్మాణ్ న్యాస్‌ట్రస్ట్' ప్రారంభించింది. ఇది ఏ దేశంలో ఉంది?

1) కాంబోడియా 2) థాయ్‌లాండ్

3) ఫిలిప్పీన్స్ 4) మలేషియా

**13.** దేశంలోనే తొలిసారిగా 'ఐరిస్ ఆధారిత మైక్రో ఏటీఎం'లను ఇటీవల ఏ బ్యాంకు ఆవిష్కరించింది?

1) యాక్సిస్ బ్యాంకు 2) ఐసీఐసీఐ బ్యాంకు

3) భారతీయ స్టేట్ బ్యాంకు 4) ఆంధ్రా బ్యాంకు

**14.** భారత సగటు తలసరి ఆదాయం గత నాలుగేళ్ల వరకు (2013 – 14 నుంచి 2016 – 17) ఎంతగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది? (2011 – 12 నుంచి 2014 – 15 మధ్య నాలుగేళ్లలో సగటు తలసరి ఆదాయం రూ. 67,594గా నమోదైంది. 2013 – 14లో తలసరి ఆదాయం 4.6 శాతం పెరిగి రూ. 68,572కు, 2014 – 15లో 6.2% వృద్ధి చెంది రూ. 72,805కు, 2015 – 16లో 6.9% పెచ్చి రూ. 77,826కు, 2016 – 17లో 5.7% పెరిగి రూ. 82,229కి చేరినట్లు కేంద్రం వెల్లడించింది)

1) రూ. 76,882 2) రూ. 77,882 3) రూ. 78,882 4) రూ. 79,882

**15.** 2018, ఆగస్టు 11న ఏ ఐఐటీ 56వ స్నాతకోత్సవంలో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొని ప్రసంగించారు? (ఆరు దశాబ్దాల నిరంతర పరిశ్రమ అనంతరం విఖ్యాత విద్యా సంస్థగా ఈ ఐఐటీకి రూ. 1000 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మోదీ ప్రకటించారు.)

1) ఐఐటీ కాన్పూర్ 2) ఐఐటీ బొంబాయి

3) ఐఐటీ మద్రాస్ 4) ఐఐటీ ఖరగ్‌పూర్

**16.** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దిల్లీలో సంస్థ రజతోత్సవ వేడుకలను 2018, ఆగస్టు 8న ఎవరు ప్రారంభించారు? (25 సంవత్సరాల క్రితం ఈయన కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్నారు. ఈయనే ఎన్ఎస్ఈని ప్రారంభించారు. రజతోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఈ కొత్త లోగోను ఆవిష్కరించారు. ఎన్ఎస్ఈ ప్రస్తుత ఎండీ, సీఈఓ విక్రమ్ లిమాయే.)

1) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

2) మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్

3) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

4) మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ

**17.** 2017 – 18 ఆర్థిక సంవత్సరంలో మోసాల కారణంగా భారత బ్యాంకులు ఎంత మొత్తం నష్టపోయినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి శివ్ ప్రతాప్ శుక్లా ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు? (2015 – 16లో రూ. 16,409 కోట్లు, 2016 – 17లో రూ. 16,652 కోట్లు భారత బ్యాంకులు నష్టపోయినట్లు మంత్రి ప్రకటించారు)

1) రూ. 26,694 కోట్లు 2) రూ. 30,694 కోట్లు

3) రూ. 36,694 కోట్లు 4) రూ. 38,694 కోట్లు

**18.** ఇటీవల ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అవయవ దానానికి అంగీకరించి వార్తల్లో నిలిచారు?

1) చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్

2) అరవింద్ కేజ్రీవాల్, దిల్లీ

3) కుమారస్వామి, కర్ణాటక

4) యోగి ఆదిత్యనాథ్, ఉత్తర్ ప్రదేశ్

**సమాధానాలు**

1-1; 2-2; 3-4; 4-2; 5-2; 6-4; 7-3; 8-4; 9-3; 10-1; 11-1; 12-2; 13-1; 14-4; 15-2; 16-2; 17-3; 18-1.

**సుప్రీంకోర్టుకి మరో మహిళా న్యాయమూర్తి**

★ సుప్రీంకోర్టులో 2018, ఆగస్టు 7న ముగ్గురు న్యాయమూర్తుల నియామకం జరిగింది. జస్టిస్ ఇందిరా బెనర్జీ (మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ వినీత్ శరణ్ (ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ కె.ఎం. జోసెఫ్‌లతో (ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా ప్రమాణస్వీకారం చేయించారు.

★ కొత్త న్యాయమూర్తుల రాకతో సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 25కు పెరిగింది. ఇంకా 6 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జస్టిస్ ఇందిరా బెనర్జీ నియామకంతో ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న జస్టిస్ ఆర్. భానుమతి, జస్టిస్ ఇందు మల్హోత్రాతో కలుపుకుని మహిళా జడ్జిల సంఖ్య ముగ్గురికి చేరింది. సుప్రీంకోర్టులో ఒకేసారి ముగ్గురు మహిళా న్యాయమూర్తులు పనిచేయడం ఇదే మొదటిసారి.

★ ఇందిరా బెనర్జీతో కలుపుకుని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటివరకూ సుప్రీంకోర్టుకు 8 మంది మహిళా న్యాయమూర్తులు నియమితులయ్యారు.

**రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్**

★ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా అధికార ఎన్‌డీఏ ప్రతిపాదించిన జేడీ (యూ) సభ్యుడు హరివంశ్ నారాయణ్ సింగ్ (62) ఎన్నికయ్యారు. 2018, ఆగస్టు 9న రాజ్యసభలో జరిగిన ఎన్నికలో హరివంశ్‌కు 125 ఓట్లు రాగా, విపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి బి.కె. హరిప్రసాద్‌కు 101 ఓట్లు వచ్చాయి.

★ ఉత్తర్ ప్రదేశ్‌లోని బలియా గ్రామానికి చెందిన ఈయన బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో ఎంఏ, జర్నలిజంలో డిప్లొమా చేశారు. హిందీ పత్రిక ప్రభాత్ ఖబర్‌కు ప్రధాన సంపాదకుడిగా పనిచేశారు. బిహార్ సీఎం నితీష్ కుమార్‌కు హరివంశ్ సన్నిహితుడు. ఆయన పార్టీ జేడీ (యూ) నుంచే రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు.

★ ఎంపీగా తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికైన ఈయన ఆ పదవిలో ఉండగానే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ అయ్యారు.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net

www.eenadupratibha.net